An AIChE Technology Alliance
CCPS
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
10 YEAR ANNIVERSARY
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# నేను కేవలం ఆపరేటరును! నేను ఏమి చేయగలను?

సెప్టెంబర్ 2012

కర్మాగారాలలో కార్మికుల నుంచి ఎక్కువగా వినిపించే విమర్శ ఇదే, "ఉత్పత్తి ప్రక్రియలో భద్రత విధానాన్ని అభివృద్ధి చేయడానికి నేనేమి చేయాలి? నేను ఒక చిన్న ఆపరేటరును (టెక్నీషియన్, మెకానిక్ మొ॥ వారు) నా వృత్తి కేవలం వాల్వులను త్రిప్పడం, యంత్రాలను పనిచేయించడం, శాంపల్స్‌ను తీసుకోవడం, రెంచ్‌లను త్రిప్పడం, యంత్ర పరికరములను సరిచేయడం మాత్రమే. అయితే ఆపరేటర్లు, నిర్వహణ సిబ్బంది కర్మాగారపు పనివిధానాలను ప్రభావితం చేయలేరు మరియు డిజైన్ మార్చడం సాధ్యం కాదనీ, యంత్ర పరికరాల యొక్క తయారీలో వాడే మెటల్స్‌ను మార్చడం సాధ్యం కాదనేది సత్యం. అయితే, కార్మికులకు ఉత్పత్తి విధానంపై సమగ్రమైన పరిశీలన/అవగాహన కలిగి ఉంటారు. వారికి యంత్రాల యొక్క పనితీరు, ఏ పరిస్థితులలో యంత్రాలు ఎలా పనిచేస్తాయి, మొదలగు విషయాలు మరియు ఉత్పత్తి ప్రక్రియకు ఏ పరిస్థితులు అనుగుణమో ఖచ్చితంగా తెలిసి ఉంటుంది.

యోగి "బేరా" అనే బ్యాస్కెట్ బాల్ ఆటగాడు, మనం విషయాలను పరిస్థితులను గమనించడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చంటాడు. ఉత్పత్తి భద్రత విషయంలో కూడా ఇది సత్యం. మీరు మీ కర్మాగారాన్ని పరిశీలించడం ద్వారా మరియు నిశితంగా గమనించడం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవచ్చు.అపరిశుభ్రంగా ఉన్న నేల లేదా, యంత్రపు గొట్టాల నుంచి రసాయనాలు బయటికి లీకులకు ఆస్కారం ఉంది. ఈ లీకులను వాటంతట అవే పూడిపోవని మనందరికీ తెలిసిన విషయమే. మీరు చూసిన విషయాన్ని మీ సూపర్‌వైజర్‌కు చెప్పండి. మరియు మరమ్మత్తుల జాబితాలో వ్రాయండి. ఈ దిగువన ఉదహరించిన కొన్ని లోపాల చిత్రాలు మీరు కూడా మీ ప్లాంటులో చేసి ఉంటారు.


















← ఎలక్ట్రికల్ మరియు వైరింగు అపాయాలను గమనించండి.

## మీరు ఏమి చేయాలి?

➔ మీ కర్మాగారపు ఉత్పత్తి ప్రక్రియను, యంత్రాల యొక్క పనితీరును అర్థం చేసుకోండి! యంత్రాలు ఏలా పనిచేస్తాయో తెలుసుకుంటే మరియు అవి సరిగా పనిచేయనపుడు ఎలా గుర్తించాలి.

➔ మార్పులను నిశితంగా గమనించండి - రంగు, వాసన, లీకులను, యంత్రాల యొక్క శబ్ధ తరంగాలలో మార్పులను, పై వాటిలో చిన్న మార్పులను గమనించినా - సంబంధిత సూపర్‌వైజర్‌కు తెలపండి.

➔ తణిఖీ నివేదిక షీట్లును ఖచ్చితంగా పూరించండి. ఏవైనా లోపాలను ఒకసారి నమోదు చేసినా, మరల మరల వాటిని నమోదు చేయండి. మీ సూపర్‌వైజర్‌ను ఆ లోపాన్ని ఎంతకాలంలో సరిచేస్తారో ప్రశ్నించండి? లోపం సరిచేసే వరకు తణిఖీ నివేదికలో నమోదు చేయడం మానకండి.

➔ యంత్రాలలో మీరు గమనించిన భద్రతా లోపాలను వెంటనే సంబంధిత అధికార్లు దృష్టికి తీసుకువెళ్ళండి. ఉదా : గార్డులు సరిగా లేకపోవడం, బోల్టులు ఊడిపోవడం, పైపు హ్యాంగర్స్ స్థానంలో లేకపోవడం ద్వారా ఇంధనం ఇవన్నీ కూడా అశ్రద్ధ చేస్తే భారీ ప్రమాదానికి దారి తీయగలరు. తద్వారా ప్రమాదకరం గాయములు లేక గాయముల బారిలో పడుట, ఒలుకుట, అగ్ని మరియు పెద్ద ఉప్పెనలు సంభవించును.

➔ సిబ్బందితో జరిగే సమావేశాల యందు భద్రతా సమావేశాలయందు భద్రతా లోపాలను ఎత్తి చూపండి. మరియు మిగతా వారి సలహాలను ఆలకించండి.

➔ మీ వంతు బాధ్యతను మీరు నిర్వహించండి. ఉదాహరణకు మిమ్మల్ని ఎవరైనా ఉత్పత్తి ప్రక్రియ గురించి గానీ, మార్పులను గురించి గానీ పరిశీలించమనిన, అత్యంత శ్రద్ధతో - మీ జీవిత పరమావధిగా భావించి సవివరంగా తెలియజేయండి.

**ఉత్పత్తి ప్రక్రియ అందరి పైనా ఆధారపడి ఉన్నది!**

AIChE © 2012. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, and Vietnamese.